అవార్డులు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేతి రాత బాగుంటే మంచి మార్కులు : ఎమ్మెల్యే పల్లా

జనగామ, మార్చి 24 (నమస్తే తెలంగాణ) : చేతి రాత బాగుంటే చదువులో రాణించడమేగాక,.పరీక్ష సమయంలో మంచి మార్కులు వస్తాయని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఎండీ మేరాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి చేతి రాత పోటీలు సోమవారం జరిగాయి. సు మారు 12 వేల మంది విద్యార్థులు పోటీ పరీక్ష రాశారు. ఇందులో జనగామలోని ఎస్ఆర్ ట్యూషన్ అకాడమీ విద్యార్థులకు స్టేట్ బెస్ట్ పర్ఫెక్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డు, స్పార్క్ అవార్డు లభించాయి. మరో 10 మంది విద్యార్థులు స్టేట్ విన్ అవార్డ్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు. చేతి రాతలో శాన్విక, శ్రీవేద, మిధున, అవంతిక, రిషిద్రి, వరుణ్ నాయక్, ఈశ్వర సాయి, అనన్య, సాహిత్య, శరణ్య, జైవీర్, శరణ్‌కు అవార్డులు, సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ట్యూషన్ అకాడమీ నిర్వాహకులు ఎండీ అన్వర్, అనిత, ప్రశాంత్ పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నర్మెట, మార్చి 24: మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గజ్జెల్లి చంద్రయ్య(50) గుండెపోటుతో సోమవారం మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్ది రాజిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ ప్రజాప్రతినిధులు రామిని శివరాజ్, ఎండీ గౌస్, కొంపెల్లి రాజు, గుండేటి రాజశేఖర్, పులి రాజు, నాగపురి రాజు, కొంపెల్లి రాజేశ్, గుండేటి రాంచందర్, గొల్లపల్లి రాజు, అరిగె సాయికుమార్, ఎర్రవెల్లి సాయి, బొట్టు నాగేశ్, బానోత్ రాములు ఉన్నారు.

బహిరంగ ప్రకటన
డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మరియు సూచనల మేరకు ఈ పత్రికా ప్రకటన జారీ చేయబడినది. తెలంగాణ అంతటా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, యంత్రాలు మరియు ఇతర వ్యవసాయ సామాగ్రి వ్యాపారాన్ని కొనసాగిస్తున్న కంపెనీ అయిన డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అంతర్గత ఆడిట్‌లో స్టాక్ కౌంట్స్‌లో కవర్ చేయబడని వ్యత్యాసాలు మరియు ఒకే వ్యక్తికి చెందిన అనధికృత ఆర్థిక లావాదేవీలు కనుగొనబడినందున ఈ స్టేట్‌మెంట్ జారీ చేసినది.

జరిగిన అక్రమ లావాదేవీలకు సదరు వ్యక్తి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు ఒప్పుకున్నారు. కంపెనీతో పరిష్కారాలు రాజీకి ఏకీభవించారు. ఈ యొక్క పరిణామం కంపెనీ సమగ్రతకు, విలువలకు చిహ్నం కాదు.

డిబిల్ పారదర్శకత, చిత్తశుద్ధి మరియు మోసం కొరకు జీరో-టాలరెన్స్ పాలసీకి కట్టుబడి ఉంటుంది. సదరు కంపెనీ ఉద్యోగులు మరియు వినియోగదారుల మధ్య అనధికృత లావాదేవీలకు ఎలాంటి బాధ్యత వహించదు, దీనికి వారే బాధ్యులు. ఈ విషయం కంపెనీ పేరు ప్రతిష్టలు మరియు కార్యకాలాపాలను ప్రభావితం చేయదు మరియు డిబిల్ నైతిక వ్యాపార పద్ధతులు మరియు క్రమబద్ధం చేసే నిబద్ధతను కొనసాగిస్తుంది.

డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
సి.వి.రావంత్, అడ్వకేట్
అల్లాడి లా చాంబర్స్
215, లేన్ నెం. 6, ఎమ్మెల్యే కాలనీ,
బంజారాహిల్స్, హైదరాబాద్,
తెలంగాణ-500 034, **9646916666.**

పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన సీఐ

దేవరుప్పుల, మార్చి 24: పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి మండలంలోని కామారెడ్డిగూడెం, దేవరుప్పుల ఉన్నత పాఠశాలల కేంద్రాలను పరిశీలించారు. స్థానిక ఎస్సై సృజన్‌కుమార్ వెంటరాగా పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీఐ వివరించారు. బయటి వ్యక్తులు ప్రవేశించకుండా కానిస్టేబుళ్లు అప్రమత్తంగా ఉండాలని మహేందర్ రెడ్డి సూచించారు. విద్యాశాఖ అధికారుల సూచనలు పాటించి ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా చూడాలన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- అర్జీలపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- 'ప్రజావాణి'లో అధికారులకు కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఆదేశం

అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, మార్చి 24 : ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 'ప్రజావాణి' కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి 66 మంది అర్జీదారుల నుంచి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని క్యూటీక్యూ రెస్టారెంట్‌లో ఇటీవల బిర్యానీ తింటున్న కస్టమర్లకు బొద్దింక రావడంతో సమాచారం అందుకున్న మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేసి నామమాత్రం ఫైన్ వేసి శాంపిల్‌ను సేకరించలేదని పలువురు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రెస్టారెంట్ నిర్వాహకులను మున్సిపల్ అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ వర్కర్స్‌కు ఐదు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని, ఎంసీహెచ్ వర్కర్స్‌కు రెండు నెలల వేతనాలు ఇవ్వకపోవంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. లింగాలఘనపురం మండలం సిరిపురానికి చెందిన బర్ల లక్ష్మి అనే వృద్ధురాలి పోషణను తన కుమారులు పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు వివరించారు. రఘునాథపల్లి మండలం ఫతేషాపూర్‌కు చెందిన పలువురు గ్రామస్తులు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ప్రజలు రాకపోకలు సాగించడానికి రైల్వే గేట్‌ను కొనసాగించాలని వినతిపత్రం అందజేశారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లికి చెందిన కటకం వెంకట శ్రీధర్ తనకు సంబంధించిన 21 గుంటల భూమిలో అక్రమ ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. దేవరుప్పుల మండలం కోలుకొండకు చెందిన జూ కంటి ఐలయ్య తనకు సంబంధించిన 3.04 ఎకరాల వ్యవసాయ భూమికి పట్టా దా రు పాస్ పుస్తకం మంజూరు చేయాలని అర్జీ అం దజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణం గా పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను జిల్లాలో ఈ నెల 31వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 12 మండలాల్లోని 12 గ్రామ పంచాయతీల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇళ్ల మార్కింగ్ పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, డీఆర్డీవో వసంత, కలెక్టరేట్ ఏవో మన్సూరీ, సీపీవో శ్రీనివాస్, డీపీవో స్వరూప, డీసీఎస్‌వో సరస్వతి, డీడబ్ల్యువో ఫ్లోరెన్స్, డీఏవో రామారావు నాయక్, డీపీవో స్వరూప, సీపీవో పాపారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ పోస్టుకు రాజీనామా

లింగాలఘనపురం, మార్చి 24 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-1లో విధులు నిర్వర్తిస్తున్న అంగన్‌వాడీ టీచర్ కొడితాల రాణి ఉద్యోగానికి రాజీనామా చేశారు. సోమవారం తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హౌంసమ్మకు అందించారు. అంగన్‌వాడీ కేంద్రానికి కొడితాల రాణి అనారోగ్యకారణాలతో కొన్ని నెలలుగా సెలవులు పెడుతుండడంతో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఇటీవల ఆమెను మందలించారు. 'విధుల్లోనైనా చేరాలి.. లేకుంటే రాజీనామా చేయాలి..' అని ఆదేశించడంతో రాణి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో రెండు మూడు రోజుల్లో అంగన్‌వాడీ కేంద్రానికి ఇన్‌చార్జి టీచర్‌ను ఏర్పాటు చేస్తామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హౌంసమ్మ తెలిపారు.

అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండొద్దు : జడ్పీ సీఈవో

ఎంపీడీవో ఆఫీస్‌లో రికార్డులను పరిశీలిస్తున్న మాధురిషా

లింగాలఘనపురం, మార్చి 24 : అభివృద్ధి ప నులు పెండింగ్‌లో ఉండొద్దని, చేపట్టిన పనులకు సంబంధించి రికార్డులు సక్రమంగా ఉండాలని జడ్పీ సీఈవో మాధురీషా అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని సోమవారం ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలో ఉద్యోగుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు జీపీ అధ్వర్యంలో తహసిల్ ఆఫీస్ ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. మాధురీషా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకను గుణంగా పనిచేయాలని కోరారు. తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఈవోపీఆర్డీ రఘురామకృష్ణ, సూపరింటెండెంట్ సీతారాంనాయుడు, పంచాయితీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, శంకర్, కారోబార్ బోయిని సురేశ్‌కుమార్, నాయకులు రాగల్ల ఉపేందర్, వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, మార్చి 24 : సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని పింకేశ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే జబ్బు అన్నారు. జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధిని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు జిల్లాలో 1051 క్షయ వ్యాధి కేసులు నమోదైనట్లు తెలిపారు. వ్యాధి నిర్మూలనలో 91 శాతంతో రాష్ట్రంలో జిల్లా 15వ స్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. క్షయ రోగులకు పౌష్టికాహార నిమిత్తం నెలకు రూ.వెయ్యి చొప్పున ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో తొమ్మిది క్షయ రహిత గ్రామ పంచాయతీలను గుర్తించినట్లు తెలిపారు. అనంతరం క్షయ నిర్మూలనకు కృషి చేసిన ఉద్యోగులకు, టీబీ చాంపియన్‌కు, ఆశ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలతో పాటు మెమొంటోలు అందజేశారు.

కొడకండ్లలో కంటి వైద్య శిబిరం

కొడకండ్ల, మార్చి 24 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్, ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధీర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, ఆప్లమిక్ ఆఫీసర్ ఆకుల రాజన్న పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం 52 మందికి కంటి సమస్యలున్నట్టు గుర్తించారు. ఆపరేషన్ అవసరమైన వారిని హైదరాబాద్‌లోని శంకర్ కంటి దవాఖానకు తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ ఏల్పుగొండ ఉపేందర్, చిదిరాల ఎల్లయ్య, అంజయ్య, ప్రవంతి, సంతోష, శ్రీలత, సువర్ణ పాల్గొన్నారు.

ఐపీఎల్ బెట్టింగ్‌లకు యువత దూరంగా ఉండాలి : సీఐ

పాలకుర్తి, మార్చి 24: ఐపీఎల్ 18వ సీజన్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో క్రికెట్ అభిమానులు, యువకులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లతో మోసపోవద్దని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్, జూదం, చట్టవిరుద్ధమన్నారు. బెట్టింగ్‌లు జీవితాలను నాశనం చేస్తుందన్నారు. కుటుంబాలను రోడ్డున పడేసి చిన్నాభిన్నం చేసే ప్రమాదం ఉందన్నారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లేదా డయల్ 100, 112కి సమాచారం అందించాలని సీఐ సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు.

విద్యుత్ కోతలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ

ట్రాన్స్‌కో ఎస్ఈ వేణుమాధవ్

జనగామ, మార్చి 24 (నమస్తే తెలంగాణ) : వేసవిలో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని ట్రాన్స్‌కో జనగామ సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజినీర్ టీ వేణుమాధవ్ తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ లోడ్ పెరిగే అవకాశమున్న చోట ఇప్పటి వరకు ఆరు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచామని, 91 ప్రాంతాల్లో కొత్తవి ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. 63 చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచామని, మూడు నెలల నుంచి వేసవి ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఫీడర్లు ఉన్న చోట వీసీబీలు ఏర్పాటు చేయడంతో కరెంట్ సరఫరాలో అంతరాయాలు తగ్గుతాయని వివరించారు. పీక్ లోడ్ సమయాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల లోడ్ తెలుసుకునేందుకు టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకుంటున్నామని, దీంతో పీక్ లోడ్ పెరిగే వాటిని తెలుసుకొని సామర్థ్యాన్ని పెంచవచ్చని చెప్పారు. సబ్‌స్టేషన్‌లో సూక్ష్మ లోపాలను గుర్తించేందుకు థర్మల్ ఇమేజింగ్ కెమెరాలను వినియోగించి లోపాలను కనుగొని సరిచేస్తూ అంతరాయం లేకుండా చూస్తున్నామని ఆయన తెలిపారు. లోవోల్టేజీలో హెచ్చు తగ్గులు లేకుండా కెపాసిటర్ బ్యాంకులతో సబ్‌స్టేషన్లు, లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రించడంతో నష్టాలు తగ్గుతాయని టీ వేణుమాధవ్ తెలిపారు.

భూగర్భ జలాలు పెంచేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలి

తాటికొండలో ర్యాలీని ప్రారంభిస్తున్న షేక్‌రిజ్వాన్‌బాషా

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 24 : వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం మండలంలోని తాటికొండలో వాటర్‌షెడ్ యాత్రను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం రైతువేదిక వద్ద మొక్కలను నాటారు. వాటర్‌షెడ్ మార్గదర్శకుల ను సత్కరించి, ప్రశంసా పత్రాలతో పా టు మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో 35 ప్రాజెక్టుల ద్వారా మొత్తం 248 గ్రామాల్లో చేపట్టిన వాటర్‌షెడ్ పథకంలో జనగామ జిల్లాలో తొలుత తాటికొండ, మీదికొండ గ్రామాలు ఎంపికయ్యాయని వివరించారు. వర్షపు నీటిని వృథా కానివ్వకుండా ఒడిసిపట్టడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. చెక్‌డ్యాములు, ఊట కుంటల ద్వారా భూగర్భ జలాలను పెంచడంతో సాగుకు నీరందుతుందన్నారు. ఈ పథకం ద్వారా పండ్ల తోటలు, అడవి మొక్కల పెంపకం చేపట్టి ఉపాధి హామీ పథకంలో మంజూరు చేస్తామన్నారు. కరువు పనికి రోజుకు రూ.300 ప్రభుత్వం చెల్లిస్తుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వాటర్ షెడ్ పథకంలో రూ.50 వేల రుణ సదుపాయాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వసంత, డీఏవో రా మారావు నాయక్, డీవైఎస్‌వో వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, పీఆర్ ఏఈ రామకృష్ణారావు, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఏదునూరి సత్యం, నర్సింగరావు, మాజీ సర్పంచ్ నగరబోయిన మణెమ్మా యాదగిరి పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న ఎల్లయ్య

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

బచ్చన్నపేట, మార్చి 24: ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఇంజ ఎల్లయ్య అన్నారు. సోమవారం మండలంలోని పోచన్నపేటలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మా ట్లాడుతూ కూలీలకు కనీస వేతనం రూ.600 చెల్లించాలని, ప్రతి 15 రోజులకోసారి వేతనాలు ఇవ్వాలన్నారు. వేసవిలో కూలీలకు నీడ కల్పించడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని అధికారులను ఆయన కోరారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

లింగాలఘనపురం, మార్చి 24 : బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్‌సీఈఆర్‌టీ (స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్) పరిశీలకులు సయ్యద్ మతిన్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంతోపాటు కుందారం హైస్కూల్‌ను సోమవారం ఆయన సందర్శించారు. అహ్మద్ మాట్లాడుతూ బాలల రక్షణ కోసం రూపొందించిన చట్టాలను వివరించడంతోపాటు తరగతి గదుల్లో గోడలపై క్యాలెండర్లను ఏర్పాటు చేయాలన్నారు. పాఠ్యాంశాల బోధనలో భాగంగా టీఎల్ఎంను ఉపయోగించాలని సూచించారు. విద్యార్థులను న్యూనతాభావం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తద్వారా విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో గౌసియా, కేజీబీవీ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, కుందారం హైస్కూల్ హెచ్ఎం బిట్ల రవికిరణ్, ఉపాధ్యాయులు శ్రీనివాసాచార్యులు, రజిత, రమాదేవి, వెంకటేశ్వర్లు, రాములు, సుధారాణి, సిద్ధార్థ, హుస్సేన్, వీ శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతి లేకుండా వాగులోని ఇసుక తరలింపు

కడవెండిలో ట్రాక్టర్‌ను పోలీసులకు పట్టిచ్చిన స్థానికులు

ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులకు పట్టిస్తున్న స్థానికులు

దేవరుప్పుల, మార్చి 24 : మండలంలోని కడవెండి వాగు నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూఢ వీరన్న ట్రాక్టర్‌ను సోమవారం స్థానికులు అడ్డుకుని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. కడవెండి వాగు నుంచి ప్రభుత్వ అనుమతితో రెండు ట్రాక్టర్లు, అనుమతి లేకుండా మరో మూడు ట్రాక్టర్లు ఇందిరమ్మ ఇండ్లపేర లకావత్ తండాకు ఇసుకను తరలిస్తున్నారు. తహసీల్దార్ ఇచ్చిన సమయం దాటినా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను స్థానికులు పట్టుకుని ఎస్సై సృజన్‌కుమార్‌కు అప్పగించారు. ఇదిలా ఉండగా ఒక్క సోమవారం రోజే తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి 50 ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వడం వివాదాస్పదంగా మారింది. ఇందిరమ్మ ఇండ్లకు, ప్రభుత్వ పనులకు తహసీల్దార్ అనుమతులు ఇస్తున్నా, ట్రాక్టర్లతో తరలిస్తున్న ఇసుక నిర్దిష్ట ప్రాంతానికి చేరడం లేదు. అనుమతులిచ్చి చేతులు దులుపుకుంటున్న రెవెన్యూ శాఖ ఇసుక ట్రాక్టర్ల ద్వారా అనుమతి ప్రదేశానికి చేరుతుందా అనే విషయం పట్టించుకోకపోవడంతో ట్రాక్టర్ యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. కాగా కడవెండి వాగులో పట్టుకున్న ట్రాక్టర్ పొట్టిగుట్ట తండాకు చెందిన మూఢ వీరన్నది కాగా ఇతడు అనేక సార్లు అక్రమంగా ఇసుకను తరలిస్తూ పట్టుపడ్డాడని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్ తెలిపారు. ఇతడిపై కేసులు నమోదయ్యాయని వివరించారు.అధికార పార్టీ అండదండలతో వీరన్న అదే పనిగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని స్థానికులు ఆరోపించారు.

కొనసాగుతున్న 'పది' పరీక్షలు

మూడో రోజు 99.94 శాతం మంది విద్యార్థులు హాజరు

జనగామ చౌరస్తా, మార్చి 24 : పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. మూడో రోజు సోమవారం జిల్లాలోని 41 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన తృతీయ భాషా (ఇంగ్లిష్) పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6,206 మంది హాజరుకావాల్సి ఉండగా, 6,202 మంది హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం రమేశ్ తెలిపారు. నలుగురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 99.94 హాజరు శాతం నమోదైనట్లు తెలిపారు. పల్లగుట్ట క్రాస్ రోడ్డులో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, స్టేషన్ ఘన్‌పూర్ హోలీ క్రాస్ హైస్కూల్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తనిఖీ చేశారు. డీఈవో రమేశ్ కొన్ని, బచ్చన్నపేట జడ్పీహెచ్ఎస్, జనగామ సెయింట్ పాల్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

చేనేత కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక

జనగామ చౌరస్తా, మార్చి 24 : జిల్లా కేంద్రంలోని చేనేత కార్మికులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బిర్రు నరేశ్, కోశాధికారిగా ఆమంచ రవికుమార్, ముఖ్య సలహాదారులుగా మచ్చ బాల్నర్సయ్య, వంగ లక్ష్మయ్య, ఉపేందర్, బాలస్వామి, యెనగందుల కృష్ణ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటన విడుదల చేశారు. కళ్లెం రోడ్డు మార్గంలోని సర్వే నంబర్ 314లో 1994లో పద్మశాలి కులస్తులు చేనేత కార్మికులకు నివాస స్థలాల కోసం అప్పటి తహసీల్దార్ నుంచి 252 మంది ఇళ్ల పట్టాలు పొందినట్లు తెలిపారు. ఇళ్ల పట్టాలు కలిగిన వారి సంక్షేమం కోసం నూతన కమిటీ పనిచేస్తుందని వారు పేర్కొన్నారు.

27న మండల కేంద్రాల్లో సీపీఎం ఆందోళనలు

రఘునాథపల్లి, మార్చి 24: గత అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 27న మండల కేంద్రాల్లోని తహసిల్ ఆఫీసుల ఎదుట సీపీఎం నేతృత్వంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా నాయకుడు రాపర్తి రాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, నాయకులు పొదల నాగరాజు, కడారి అయిలయ్య, కుమార్ పాల్గొన్నారు.

పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు పర్యవేక్షించాలి : ఎస్సై

స్టే